క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన అవసరం



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రస్తుత పరిస్థితుల్లో సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీసు సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకూ గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని, సకాలంలో స్పందించి సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపుదాం'



జఫర్‌గఢ్: కేంద్రంలోని రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. అఖిల భారత కిసాన్ సభ ఏఐకెఎస్ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధి కూనూర్, జఫర్‌గఢ్, తమ్మడపల్లి(జి), తిమ్మంపేట, సాగరం గ్రామాల్లో బుధవారం నాయకులు సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు పిన్నింటి సమ్మయ్య, బుల్లె దూడయ్య, అజయ్, పిన్నింటి మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

విరాళం



లింగాలఘణపురం: మండలంలోని చీటూరులో ఏర్పాటు చేస్తున్న అంబేడ్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి రూ.20వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, ఎంపీటీసీ సోమలక్ష్మి, ఉపసర్పంచ్ గణేష్, నాయకులు రమేష్, ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మధు,కరుణాకర్, పరశురాములు ఉన్నారు.

'క్షమాపణ చెప్పాలి'



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో తగిన గుణపాఠం తప్పదని ఏఐపీసీ(ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్) సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ హెచ్చరించారు. డివిజన్ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల షోడాషపల్లి గ్రామంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లేదని, పార్టీకి నాయకులు, కేడర్ లేదంటూ ఎమ్మెల్యే రాజయ్య అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర, హాత్ సే హాత్ యాత్రకు ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందన కనిపించలేదా, కళ్లు కనిపించపోతే మీ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో పరీక్ష చేయించుకుని కళ్లద్దాలు పెట్టుకుని చూడాలని ఎద్దేవా చేశారు. సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, పార్టీ జిల్లా నాయకుడు బేతి జయపాల్‌రెడ్డి, నాయకులు సుమన్‌నాయక్, వంగాల భాస్కర్‌రెడ్డి, గోనెల ఎల్లయ్య, చల్లా తిరుపతి, జాలగపు వనమాల సారయ్య, నాగబండి సంతోష్, కోల శ్రీనివాస్, కొడపర్తి రవి, రాంలాల్, నీల రాకేష్, సంపత్, ఎల్లగౌడ్, గట్టు వెంకటస్వామి పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘన

కొడకండ్ల: బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన కడగుట్టతండాకు చెందిన భూక్య వెంకన్నను బుధవారం జైలుకు పంపినట్లు ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న భూక్య వెంకన్నను 9 జూన్ 2022న పట్టుకొని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశామని సీఐ తెలిపారు. ఇదే వ్యక్తి బైండోవర్‌ను ఉల్లంఘిస్తూ 16 నవంబర్ 2022న నాటుసారా అమ్ముతూ పట్టుబడ్డాడని, బైండోవర్ నిబంధనలు ఉల్లంగించినందుకు తహసీల్దార్ రూ.లక్ష జరిమానా విధించగా చెల్లించనందున అతన్ని అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు పంపినట్లు సీఐ తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడినట్లయితే కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొంటామని సీఐ హెచ్చరించారు.

సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలి

● సమీక్షలో కలెక్టర్ శివలింగయ్య

జనగామ: జిల్లాలో 2021–22 సీఎంఆర్ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గత యాసంగిలో రైస్ మిల్లర్లకు 1,56,179 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా 95,221 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉందని, ఇప్పటి వరకు 90 శాతం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు చెప్పారు. మిగిలిన 10,663 మెట్రిక్ టన్నుల(10శాతం) బియ్యాన్ని ఈనెల చివరి నాటికి ఇవ్వాలని, లేదంటే ఈ యాసంగికి ధాన్యం కేటాయింపు ఉండదని మిల్లర్లకు సూచించారు. సమావేశంలో డీసీఎస్‌ఓ రోజారాణి, సివిల్ సప్లయీస్ డీఎం సంధ్యారాణి, డీటీలు ఇ.శ్రీనివాస్, దేవా, మిల్లర్లు ముత్తయ్య, బాల్దే వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతికి 600 మంది

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు 600 మంది ప్రతినిధులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య అన్నారు. ఈ విషయమై బుధవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతకుమారి టెలీకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టర్ శివలింగయ్య ఆయా శాఖల అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా నుంచి 12 ప్రత్యేక బస్సుల్లో 600 మంది ప్రతినిధులను తీసుకువెళ్లాలని, ఇందుకు సంబంధించి 24 మంది ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. జయంతి ఉత్సవాలకు వచ్చే ప్రతినిధులకు టిఫిన్స్, భోజన వసతి, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. డీపీఓ రంగాచారి, సివిల్ సప్లయీస్ అధికారి ఎం.రోజారాణి తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

జాబితాలో తొలగించిన ఓటర్లను పరిశీలించాలి

ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అనంతరం అదనపు కలెక్టర్, పాలకుర్తి ఈఆర్వోతో కలిసి కలెక్టర్ శివలింగయ్య జిల్లా అధికారులతో మాట్లాడారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా చూడాలని, జిల్లాలోని ఫొటో సిమిలర్ ఎంట్రీలను ఆర్డీఓలు, తహసీల్దార్‌లు పరిశీలించి అర్హులకు ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. వీసీలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్వోలు సీహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల విభాగం తహసీల్దార్ గంగాభవాని, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్

మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం అని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, డీఆర్డీఓ రాంరెడ్డి, అధికారులు కొర్నేలియస్, రవీందర్, డాక్టర్ మహేష్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి మన్సూరి, డాక్టర్ కరుణాకర్‌రాజు, సీపీఓ ఇస్మాయిల్, డీఎస్‌ఓ రోజా రాణి పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం



కిట్లు, కరదీపికలతో విద్యార్థినులు, వైద్యులు

నర్మెట: అతి ప్రాచీనమైన ఆయుర్వేద వైద్య విధానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆయుష్ వైద్యాధికారి తొడుపునూరి ప్రతిమ అన్నారు. ఉమ్మడి మండలాల కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యాన బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె కిట్లు, కరదీపకలు పంపిణీ చేసి మాట్లాడారు. ఆయుర్వేదం, యోగా(ప్రకృతి చికిత్స), యునాని, సిద్ధ, హోమియోపతి సమాహారమే ఆయుష్ అని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య విధానంతో దీర్ఘకాలిక వ్యాధులతోపాటు సీజనల్, అలర్జీ, శ్వాసకోశ, జీర్ణకోశ, మూత్ర సంబంధిత, కాలేయ, ఊపిరితిత్తులు, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులను నిర్మూలించ వచ్చని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ఆయుర్వేద విభాగం పనిచేస్తున్నదని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగ నిరోధక, జ్ఞాపక శక్తి పెంచి బలాన్నిచ్చే రాగి లడ్డూలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి, ఎస్‌ఓలు బైరోజు రజిత, ఎస్.రజిత, ఏఎన్‌ఎంలు వసంత, విజయ, ఎస్‌ఎస్‌ఓ లాలు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

దేవరుప్పుల: మాతృమూర్తులు ఆరోగ్య సూత్రాలను విధిగా పాటించాలని ఆయుష్ వైద్యశాల ఆయుర్వేద వైద్యులు ఎస్‌పీ అరుణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, న్యూట్రీషియన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు న్యూట్రిషియన్ కిట్స్, ఆరోగ్య సూత్రాల కరదీపికలు పంపిణీ చేశారు. ఫార్మాసిస్టు అంజలిదేవి, ప్రత్యే క అధికారిణి సుకన్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

కంటి చూపు సమస్యతో ఎవరూ బాధపడొద్దు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటి చూపు సమస్యతో బాధపడొద్దని లక్ష్యంగా సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని రాఘవాపూర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. జెడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, సర్పంచ్ కందుల శ్రీలతశ్రీను , వార్డు సభ్యులు కత్తుల రాజు, రీగన్‌రెడ్డి, నాయకులు కుమార్, డాక్టర్ మానస, సీహెచ్‌ఓ కిషన్‌రావు, కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

కంటి సమస్య నివారణకు కృషి

జఫర్‌గఢ్: కంటి సమస్యల నివారణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఓబులాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ నీరాజారెడి పాల్గొన్నారు.

నీర్మాలలో..

దేవరుప్పుల: ప్రజారోగ్య పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషమ్, జెడ్పీటీసీ పల్ల భార్గవి సుందర్ రామిరెడ్డి అన్నారు. బుధవారం నీర్మాలలో కంటివెలుగు శిబిరాన్ని వారిద్దరు కలిసి ప్రారంభించి మాట్లాడారు. వైస్ ఎంపీపీ కత్తుల విజయ్, సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కళ్యాణి వెంకటేష్, ఉపసర్పంచ్ అన్వర్,ఎంపీడీఓ రవీందర్, ఎంపిఓ సురేష్ కుమార్, పీఐసీఎస్, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. జలంధర్ రెడ్డి, నర్సింహ్ములు, డాక్టర్ రవి రాథోడ్ శిబిర వైద్యులు ఏల అనిల్ కుమార్, శిబిర కోఆర్డినేటర్ భాగ్య, ఎఎన్‌ఎంలు దేవేంద్ర, కవిత, అంగన్‌వాడీలున్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

నారాయణపురంలో..

బచ్చన్నపేట: అంధత్వ నివారణ కోసం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని నారాయణపురం సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి అన్నారు గ్రామంలోని జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీఓ రఘురామకృష్ణతో కలిసి ప్రారంభించారు. మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, దేవీ ప్రసాద్, వైద్యులు, అంగన్‌వాడీలు ఉన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

తరిగొప్పుల: దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనితా రాజేశ్వర్‌గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ పాండ్యాల రమేష్, డాక్టర్లు రవితేజ, విజయ్‌కుమార్, ఏఎన్ం పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

తరిగొప్పుల: ప్రొహిబిషన్ కాలం ముగిసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలని సంఘం జిల్లా కార్యదర్శి భూక్య లింగం ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీటీసీలు అర్జుల మదుసూధన్‌రెడ్డి, భూక్య జుంలాల్‌నాయక్, అర్జుల సుధాకర్ రెడ్డి, అర్జుల సంపత్‌రెడి పాల్గొన్నారు.

రెగ్యులర్ ప్రకటన రాకపోతే సమ్మె బాట

స్టేషన్‌ఘన్‌పూర్: జూనియర్ పంచాయతీ సెక్రటరీల రెగ్యులరైజేషన్‌పై టీపీఎస్‌ఎఫ్ స్టేట్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు దశల వారీగా ఉద్యమాలు చేస్తూ ఈనెల 28 వరకు ప్రభుత్వం నుంచి రెగ్యులర్ ప్రకటన రాకపోతే సమ్మె బాట పడుతామని సంఘం మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం జెడ్పీటీసీ రవికి సంఘం బాధ్యులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

మండల కమిటీ అధ్యక్షుడిగా సంతోష్

పంచాయతీ సెక్రటరీల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లకావత్ సంతోష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి జల్లెల శేఖర్, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సురేందర్‌బాబు, ట్రెజరర్ రొయ్యల నరేష్, జూనియర్ సెక్రటరీ జేసుమని, కన్వీనర్ వేణుగోపాల్, ఈసీ మెంబర్లుగా శారద, అవినాష్, భవాని, అనూరాధ, ఇర్ఫాన్, అశోక్‌లు ఎన్నికయ్యారు.



తరిగొప్పుల: కేక్ కట్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

పంచాయతీ కార్యదర్శుల సేవలు భేష్

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సేవలు భేషుగ్గా ఉన్నాయని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు నియామకమై నాలుగు సంత్సరాలు పూర్తి అయినందున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈజీఎస్ ఈసీ జగదీష్, కార్యదర్శులు అనిల్‌రాజ్, సతీష్‌రెడ్డి, కిరణ్‌కుమార్, భరత్, రేవతి, సంతోష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు సాగాలి



కొడకండ్ల: బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలంటే ఐక్యంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం నాయకుడు పెదగాని సోమయ్య కోరారు. బుధవారం మండలకేంద్రానికి వచ్చిన ఆయనను గోపా నియోజకవర్గ కన్వీనర్ దేశగాని నాగరాజు సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకమై తమ హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సోమయ్య అన్నారు. కోటేశ్వర్ రావు, సాయిదుర్గలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు పల్లెల్లో ప్రచారం చేయాలని ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దినకర్ అన్నారు. పల్లెపల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. జి.నారాయణ, కే శ్రీనివాస్, అశోక్, రమేష్, బాలకిషన్ పాల్గొన్నారు.

అవార్డు రావడం అభినందనీయం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ జయశ్రీ

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం అభినందనీయమని, అందుకు కృషి చేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పనితీరు మెచ్చుకోదగ్గదని అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. అదేవిధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని ఎంపీపీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంత వేలం వాయిదా

రఘునాథపల్లి: జిల్లాలో అతి పెద్ద వారసంతల్లో ఒకటైన రఘునాథపల్లి మండల కేంద్రంలో నిర్వహించే గొర్రెలు, మేకల అంగడి వేలం వాయిదా పడింది. ప్రభుత్వం నిర్ణయించిన ఆఫ్‌సెట్ ప్రైజ్ రాక పోవడంతో వాయిదా వేసినట్లు డీఎల్‌పీఓ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు డీఎల్‌పీఓ పార్థసారధి సమక్షంలో సర్పంచ్ పోకల శివకుమార్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఏడాది కాలం పాటు నిర్వహించే సంతకు ప్రభుత్వం నిర్ణయించిన ఆఫ్‌సెట్ ప్రైజ్ రూ 51,17,851గా నిర్ణయించారు. వేలం పాటలో ఐదుగురు ఔత్సాహికుల పాల్గొనగా ప్రభుత్వ అఫ్‌సెట్ ప్రైజ్ పైన వేలం పాడలేమని పేర్కొన్నారు. దీంతో డీఎల్‌పీఓ అంగడి వేలాన్ని వాయిదా వేశారు. తిరిగి ఈ నెల 15న అంగడి వేలం నిర్వహిస్తామని, కొత్తవారు వేలం పాటలో పాల్గొనే వారు 13వ తేదీన దరఖాస్తు చేసుకోగలరన్నారు. జెడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, ఉప సర్పంచ్ రాములు ఉన్నారు.

గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయండి

స్టేషన్‌ఘన్‌పూర్: రెండో విడతలో గొల్లకురుమలకు గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయించాలంటూ ఎమ్మెల్యే రాజయ్యకు జీఎంపీఎస్ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోటె దేవేందర్, సాదం రమేష్ లు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీకి సన్నాహాలు చేయడం అభినందనీయమన్నారు. గొల్లకురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం మొదటి విడతలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లలో ఎక్కువ మొత్తంలో అక్రమాలు జరిగాయని, దీని ద్వారా మధ్య దళారులు, పశువైద్యాధికారులు లాభపడ్డారని అన్నారు. అందుకే ఈసారి దళారుల ప్రమేయం లేకుండా, అక్రమాలకు తావీయకుండా ఉండాలంటే నగదు బదిలీ చేస్తే వారికి ఇష్టం అయిన చోట ఇష్టం వచ్చిన వాటిని కొనుగోలు చేసుకుంటారని అన్నారు. ఈవిషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవెలుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

చలివేంద్రాల ఏర్పాటు

కొడకండ్ల: వేసవిలో ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందు కోసం రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. బుధవారం రామవరం బస్టాండ్ వద్ద రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మందుల శిరీషతో కలిసి ఆయన ప్రారంభించారు. పౌండేషన్ చైర్మన్ లక్ష్మణచార్యులు, రఘు, బాల్నె మహేందర్, సోమయ్య, శ్రీనివాస్, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామోజీ

పట్టణంలో..

జనగామ రూరల్: పట్టణంలోని అనంత లక్ష్మి, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మర్యాల అశోక్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం లయన్స్ జిల్లా గవర్నర్ కన్నా పర్శరాములు చలివేంద్రంను ప్రారంభించారు. ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు. లయన్స్ ప్రతినిధులు ఉప్పలయ్య, కృష్ణజీవన్, ప్రమోద్‌కుమార్, గోపయ్య, సంజీవరెడ్డి, రమేష్, కృష్ణా రెడ్డి, సందీప్, హరిశ్చంద్ర గుప్త తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పర్శరాములు

'నిరుద్యోగులతో చెలగాటం తగదు'



దేవరుప్పుల: మాట్లాడుతున్న సోమయ్య

దేవరుప్పుల: ఉద్యోగనియమాకాలు చేపట్టలేక నిరుద్యోగుల జీవితాలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ చెలగాటం తగదని బీజెపి పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ పెద్దగాని సోమయ్య విమర్శించారు. బుధవారం మండలం కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీసీ పేపర్ లీక్ చేసిన దుశ్చర్యపై ప్రజాగ్రహాన్ని తప్పించుకోవడానికి పదో తరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌ల పేరిట బండిసంజయ్ అరెస్టు హైడ్రామను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ నెల 15 వ తేదీన ఓరుగల్లులో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయంవతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, చింత సృజన్, పెద్దగొని రాజు, భాగాల నవీన్ రెడ్డి, తిరుపతి నాయక్, గుంటి అజయ్, సంగి రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

పుస్తె, మట్టెల అందజేత



బచ్చన్నపేట: తమ్మడపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి లక్ష్మి–పర్శరాములుల దంపతుల కూతురు కవిత వివాహానికి సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి పంపించిన పుస్తె మట్టెలను బీజేపీ నాయకులు మ్యాకల రమేష్ బుధవారం అందించారు. గోపాల ఆంజనేయులు, పత్తి భాస్కర్, కొమ్ము నవీన్, మ్యాకల భిక్షపతి, శ్రీకాంత్, రాజు, క్రాంతి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

గ్రామాల్లో 'బలగం' సినిమా ప్రదర్శన

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట, బచ్చన్నపేటలో బుధవారం పలువురు దాతలు బలగం సినిమాను ప్రదర్శించారు. పోచన్నపేటలో దాతలు బీజేపీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గూడ సిద్దారెడ్డి, బచ్చన్నపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు పైస రాజశేఖర్‌లు పెద్ద స్క్రీన్ ద్వారా సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఇబ్రహీంపూర్‌లో..

రఘునాథపల్లి: పల్లెల్లో బలగం సినిమా ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో సర్పంచ్ దొరగొల్ల అయిలమ్మ, రైతుబంధు మండల సభ్యుడు దొరగొల్ల యాదగిరి ఆధ్వర్యంలో రాత్రి బలగం సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతుబంధు మండల సభ్యుడు దొరగొల్ల యాదగిరి మాట్లాడారు.

సుస్థిర పురోగతికి స్వచ్ఛత ప్రణాళికలు

దేవరుప్పుల: సుస్థిర పురోగతి కోసం స్వచ్ఛత ప్రణాళికలు అనివార్యమని ఎంపీపీ బసావిత్రి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్‌బీఎం రెండో విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా దేవునిగుట్టతండాలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

మహిళల ఉపాధి కల్పనకు చర్యలు

దేవరుప్పుల: మహిళల ఉపాధి కల్పనకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎంపీపీ బస్వ సావిత్రి పేర్కొన్నారు. బుధవారం కడవెండి దొడ్డి కొమురయ్య స్మారక భవన్‌లో పలువురు మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను అందజేశారు.

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

పాలకుర్తి: బ్యాంకు సేవలను స్థానికులు వినియోగించుకోవాలని పాలకుర్తి పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు 129వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడారు. అనంతరం కస్టమర్లను సత్కరించారు.

చేయూత

రఘునాథపల్లి: ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న ఓ నిరుపేద రెండు కిడ్నీలు దెబ్బతిని అల్లాడుతోంది. డయాలసిస్ చేసుకోలేని స్థితిలో ఉన్న మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన బొనాసి సుగుణమ్మ దీన స్థితిని గుర్తించిన అదే గ్రామానికి చెందిన పొన్నాల నాగరాజు చేయూత అందించారు. బుధవారం నాగరాజు బాధితురాలి నివాసానికి చేరుకొని 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి ఔదార్యం చాటారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

లింగాలఘణపురం: మండలంలోని కిష్టగూడెం శివారు డీకే తండాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ.45 లక్షల సీసీ రోడ్డు పనులను బుధవారం ఎంపీపీ జయశ్రీ ప్రారంభించారు.

మే 20, 21న దుర్గామాత పండుగ

బచ్చన్నపేట: మండలంలోని లక్ష్మాపూర్‌లో దుర్గామాత పండుగ తేదీలను ఖరారు చేసినట్లు సర్పంచ్ నూకల నవ్య తెలిపారు. బుధవారం మాట్లాడుతూ గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని నిర్మించిన తర్వాత ఇది రెండో పండుగ అని, ఈ పండుగను మే నెల 20, 21వ తేదీల్లో నిర్వహించడానికి ముహూర్తం ఖరారు చేసి లగ్న పత్రికను రాసుకున్నామని చెప్పారు.

చెక్కుల పంపిణీ

పాలకుర్తి: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం అని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తెలిపారు. ఈ మేరకు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కొడవటూర్ గ్రామానికి చెందిన ఎలుకపెల్లి చెంద్రయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థికసాయాన్ని అందించారు. బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి..

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన అంబాల సమ్మయ్య మృతి చెందగా బాల్య మిత్రులు (2010–11 పదో తరగతి బ్యాచ్) బాధిత కుటుంబానికి రూ. 42,500 ఆర్థిక సాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మూడు పదుల వయస్సు నిండకముందే తనువు చాలిన సమ్మన్న పిల్లల అభివృద్ధికి తమ బ్యాచ్ పక్షాన ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామన్నారు. తోటకూరి మహేష్, సంతోష్, లొడంగి రాజు నరేష్, ఐలయ్య, నరేష్, బబ్బూరి భూపాల్, కడియం నరేష్, కొంపెల్లి శ్రీకాంత్, రెడ్డిరాజుల యాకస్వామి తదితరులు ఉన్నారు.

క్రాంతి యూత్ ఆధ్వర్యంలో..

పాలకుర్తి టౌన్: అనారోగ్యంతో బాధ పడుతున్న మండల కేంద్రానికి చెందిన శివరాత్రి సోమయ్యకు బుధవారం క్రాంతి యూత్ ఆధ్వర్యంలో రూ. 17,500 ఆర్థిసాయం అందజేశారు. అలాగే వీరమనేని రాజేశ్వర్‌రావు, విష్ణుపూరి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అల్లమనేని రమేష్‌రావు 50 కేజీల బియ్యం అందజేశారు. యూత్ సభ్యులు యాకన్న, కిరణ్ మధు, రాజు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన బుధవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు శీల చంద్రశేఖర్, సభ్యులు రేపాల అశోక్, మహేందర్ పాల్గొన్నారు.